# ఘనంగా అర్బన్ బ్యాంక్ 110వ మహాజనసభ

అనంతపురం వైద్యం మార్చి 15 ప్రభాతవార్త
స్థానిక సుభాష్ రోడ్డు లో ఉన్న శ్రీకృష్ణదేవరాయ భవన్ లో అనంతపురం కోఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ నందు 110వ మహాజన సభను అర్బన్ బ్యాంకు డైరెక్టర్ ,,జె. రామాంజనేయులు అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా బ్యాంకు చైర్మన్ డాక్టర్ జె ఎల్ మురళీధర్ విచ్చేసి మాట్లాడుతూ అర్బన్ బ్యాంక్ అనంతపురం ప్రజల ఆర్థిక పురోగతికి ఎంతగానో దోహదపడుతుందని ,పేద మధ్యతరగతి కుటుంబాలు బ్యాంకింగ్ సేవలు వినియోగించుకోవడానికి సామాన్యులకు అత్యంత చేరువుగా బ్యాంక్ కార్యకలాపాలు అందజేస్తున్నాయని పేద మధ్యతరగతి కుటుంబాల లో ఆర్థిక వెలుగులో నింపడానికి మా పాలకవర్గం సిబ్బంది ఎల్లవేళలా కృషి చేస్తున్నారని ,ఈ ఆర్థిక సంవత్సరం 200 కోట్ల డిపోసిట్స్ ను సేకరించడమే లక్షంగా పెట్టుకున్నామని రిజర్వు బ్యాంక్ వారి ఆదేశాల ప్రకారం బ్యాంకు అఫ్ మేనేజ్ మెంట్ చేయడానికి బైలా సవరణకు ప్రతిపాదనలు పెట్టామని ,ప్రిఫరెన్సియల్ షేర్స్ పెంచాడనికి. కూడా. మహాజన సభ యందు తీర్మానాలు ఉంచగా. సభ్యులు. ఏకాభిప్రాయంతో ఆమోదించడం జరింగింది , బ్యాంకు సీఈఓ నవీన్ కుమార్ బ్యాంకు యొక్క. 202627 సంవత్సరానికి అంచనా బడ్జెట్ ప్రవేశపెట్టడం జరిగింది .ఎన్ పి ఏ 0 కలిగి ఉందని, బ్యాంక్ షేర్ హోల్డర్లకు ఈ సంవత్సరం కూడా డివిడెండ్ ఇవ్వనున్నామని తెలియ జేశారు ,ఖాతాదారులకు మెరుగైన సేవలు అందించడానికి నెఫ్ట్ , ఆర్టిజిఎస్ తోపాటు త్వరలోనే ఏటీఎం కార్డు సదుపాయాలను అందజేస్తున్నామని ఆయన తెలిపారు. ఈ జిల్లాలో అనేక జాతీయ బ్యాంకుల తో సైతం అర్బన్ బ్యాంక్ పోటీ పడి అగ్రస్థానంలో కొనసాగుతోందని భవిష్యత్తులో కూడా అర్బన్ బ్యాంక్ సేవలో అనంత ప్రజల ఆర్థిక అభివృద్ధికి తోడపడతాయని తెలియజేశారు .. ఈ కార్యక్ర మానికి బ్యాం కు సీఈఓ నవీన్ కుమార్, వైస్ చైర్మన్ లు వడ్డే సుబ్రహ్మణ్యం ,ఎం చంద్రశేఖర్, బ్యాంకు డైరెక్టర్లు సుంకర రమేష్, పి కృష్ణకుమార్, బి.రమణయ్య, గోల్డ్ భాష , రోళ్ళ భాస్కర్, జె .రామాంజనేయులు , దెరంగుల వెంకటాద్రి,చింతా భాస్కర్ ,ఎల్ .అనిల్ నాయుడు, పుళ్ళప్ప, బ్యాంక్ మేనేజర్లు ఖాజా , మేఘన , చంద్రశేఖర్ , రాధ , మరివైజ్ బ్యాంకు సిబ్బంది ,ఉద్యోగులు పెద్ద ఎత్తున ఖాతాదారులు డిపాజిట్ దారులు అనంత ప్రజలు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న బ్యాంకు చైర్మన్ జే యల్ మురళీధర్

# అట్టహాసంగా ఏనుగు పాధం కథల పుస్తకం ఆవిష్కరణ

## - ప్రణయ హంపీ నవలా రచయిత మారుతి పౌరోహిత్యంకి శివేగారి దేవమ్మ స్మారక నవలా పురస్కారం

అనంతపరం కల్చరల్, మార్చి 15 ప్రభాతవార్త
రచయిత సామాజిక బాధ్యతతో మెలిగి, సమాజాన్ని జాగ్రత పరచాలని, పురోగామి దిశలో తీసుకు వెళ్లాల్సిన బాధ్యత ఉందని ప్రముఖ సాహితీ విమర్శకులు ఆచార్య రాచపాళెం చంద్రశేఖర్ రెడ్డి ప్రసంగించారు. విమలా శాంతి సాహిత్య సాంస్కృతిక సేవా సమితి, జిల్లా రచయితల సంఘం సంయుక్త ఆధ్వర్యంలో ఆదివారం అనంతపురంలోని స్థానిక ఎన్జీవో హోంలో "ఏనుగు పాదం" కథల పుస్తకం ఆవిష్కరణ అలాగే "ప్రణయ హంపీ" నవలా రచయిత మారుతి పౌరోహితంకి శివేగారి దేవమ్మ స్మారక నవలా పురస్కార కార్యక్రమానికి ప్రముఖ కవి విమర్శకుడు తూముచెర్ల రాజారాం అధ్యక్షత వహించగా, ప్రముఖ సాహితీ విమర్శకుడు ఆచార్య రాచపాళెం చంద్రశేఖర్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని తెలుగు సాహిత్యంలో అనేక నవలలు కథలు వెలుగులోకి వచ్చాయని, చాలా వరకు సాహిత్యం సమాజాన్ని జాగృత పరిచిందని, రాయలసీమ విమర్శకు పుట్టినిల్లుని రాయలసీమ నుండి వ్యాపార సాహిత్యం రాలేదని, సమాజాన్ని చైతన్యం చేసే సాహిత్యం వచ్చిందని ప్రసంగించారు. డాక్టర్ శాంతి నారాయణ చేతుల మీదుగా రచయిత మేఘనాథ్ రెడ్డి రచించిన "ఏనుగు పాదం" కథల సంపుటి ఆవిష్కరించారు. ప్రముఖ కథా నవలా రచయిత డాక్టర్ శాంతి నారాయణ ప్రసంగిస్తూ, రాయలసీమ నుండి విస్తృతంగా సాహిత్య రంగంలో రాణిస్తున్న మేఘనాథ్ రెడ్డి, మారుతి పౌరోహితం రచనల నిండా అట్టడుగు జీవితాలు, మానవ సంబంధాలు, మానవీయ కోణాలను ఆవిష్కరిస్తూ రచనలు చేస్తున్నారని ముందు ముందు గొప్ప రచనలు చేయాలని కోరారు. కర్నూలు జిల్లాకు చెందిన ప్రముఖ రచయిత మారుతి పౌరోహితం రాసిన "ప్రణయ హంపీ" నవలకు శివే గారి దేవమ్మ స్మారక నవల పురస్కారాన్ని వి.మేఘనాథ్ రెడ్డి డాక్టర్ శాంతి నారాయణ, ఆచార్య రాచపాళెం చంద్రశేఖర్ రెడ్డి చేతుల మీదుగా అందజేశారు. ప్రణయ హంపీ నవలను సమీక్ష చేసిన కెంగార మోహన్ ప్రసంగిస్తూ సున్నితమైన మానవ సంబంధాలను సృజించిన రచయిత మారుతి పౌరోహితం ఈ నవలలో నిగూఢమైన ప్రేమ కనిపిస్తుంది శ్రమజీవుల దోపిడీ ఈ కావ్యంలో కనిపిస్తుందన్నారు. ఏనుగు పాదం కథల సంపుటిని సమీక్షించిన జిల్లా రచయితల సంఘం అధ్యక్షుడు కొత్తపల్లి సురేష్ ప్రసంగిస్తూ ఏనుగు పాదం కథలలో వస్తు విస్తృతి కనిపిస్తుంది వాక్యం ఆకట్టుకుంటుంది భాషా పలుకుబడులు మనల్ని ఆకర్షిస్తాయి శ్రీ పాత్ర ఉదాత్తంగా కనిపిస్తుందని కొనియాడారు. ప్రముఖ కథా నవలా రచయిత వి మేఘనాథ్ రెడ్డి మాట్లాడుతూ అనంతపురం జిల్లాలో సాహిత్య వాతావరణం ఎందరికో స్ఫూర్తివంతంగా నిలుస్తుందని భవిష్యత్తులో మరిన్ని కార్యక్రమాలు అనంతపురం కేంద్రంగా నిర్వహిస్తానని తెలిపారు. సభకు అధ్యక్షత వహించిన ప్రముఖ కవి విమర్శకుడు తూముచెర్ల రాజారాం ప్రసంగిస్తూ, మేఘనాథ్ రెడ్డి సాహిత్యంలో శిల్పం జానపద గీతం లో కనిపిస్తుందన్నారు. చిత్రావతి కథల రచయిత ఆకుపచ్చ వెంకటేశులు ఆహ్వానం పలకగా, మధుర శ్రీ వందన సమర్పణతో కార్యక్రమం ముగిసింది. ఈ కార్యక్రమంలో తరిమెల అమర్నాథ్‌రెడ్డి, డాక్టర్ రాధేయ, డాక్టర్ నానీల నాగేంద్ర, గోసల నారాయణస్వామి, ఎ.ఓబులపతి, చంద్రశేఖర శాస్త్రి, బి.ఈశ్వర్ రెడ్డి, గంగిరెడ్డి గారి అశ్వర్థ రెడ్డి, నర్సిరెడ్డి, డాక్టర్ జూటూరు షరీఫ్, రియాజుద్దీన్, సొరవు గోవిందరాజులు, చెట్ల ఈరన్న, డాక్టర్ అంకెశ్రీనివాస్, డాక్టర్ అప్పిరెడ్డి హరినాథ్‌రెడ్డి, డాక్టర్ ఎం.ప్రగతి, ఎస్ఎం.బాషా, మిద్దె మురళి కృష్ణ, చొప్ప వీరభద్రప్ప, డాక్టర్ సి.వెంకటరామిరెడ్డి, పూజారి ఈరన్న, డాక్టర్ తన్నీరు నాగేంద్ర, డాక్టర్ అంకె మదన్మోహన్ తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న రచయిత శాంతి నారాయణ


: ఏనుగు పాదం కథల పుస్తకం ఆవిష్కరిస్తున్న దృశ్యం

## రెండేళ్ల కనీస సర్వీసు పిఎస్ హెచ్‌ఎంలకు ముడి పెట్టరాదు - ఏపీ పీఎస్ హెచ్‌ఎం అసోసియేషన్

అనంతపురం న్యూటౌన్, మార్చి 15 ప్రభాతవార్త
మిగులు అవుతారన్న నెపంతో పిఎస్ హెచ్‌ఎంలుగా సర్దుబాటైనా స్కూల్ అసిస్టెంట్లకు కనీస సర్వీసు రెండేళ్లు ఉంటేనే బదిలీ చేసేలా నిర్బంధం పెట్టరాదని ఏపీపీఎస్ హెచ్‌ఎం అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు సివి ప్రసాద్ విద్యాశాఖను కోరారు. సర్దుబాటులో భాగంగానే పిఎస్ హెచ్‌ఎంలుగా పనిచేస్తున్న విల్లింగ్ ఉన్న స్కూల్ అసిస్టెంట్లను తిరిగి ఉన్నత పాఠశాలలకు పంపించాలని కోరారు. క్లస్టర్ టీచర్లగా పనిచేస్తున్న స్కూల్ అసిస్టెంట్లను, అప్‌గ్రేడ్ పదోన్నతులు పొందిన పండితులను సర్వీసు నిబంధనతో సంబం ధం లేకుండా బదిలీలలో అనుమతిస్తున్నప్పుడు పదోన్నతులు, నియా మకాలకు ముందే సర్దుబాటు చేస్తున్నప్పుడు పిఎస్ హెచ్‌ఎంల పట్ల మెతక వైఖరి వద్దని తెలిపారు. ముందు పిఎస్ హెచ్‌ఎంలను సర్దుబాటు చేసిన తర్వాతే బదిలీలు, పదోన్నతులు, నియామకాలు చేపట్టాలని కోరారు. లేకపోతే అన్యాయం జరుగుతుందని తెలిపారు. సమస్యను న్యాయపరంగా మార్చవద్దని తెలిపారు. జిల్లా అధ్యక్షులు డా.సుబ్బర, రామాంజనేయులు ప్రధాన కార్యదర్శి ఆర్.సత్యనారాయణ రెడ్డి, ట్రెజరర్ ప్రతాప్ రెడ్డి, రాష్ట్ర నాయకుల శ్రీధర్ గౌడ్, రంగారెడ్డి, ఉపాధ్యక్షులు కె.శివశంకర్ రెడ్డి, కార్యదర్శి, జగదీష్ అసోసియేట్ ప్రెసిడెంట్ సద్దానప్ప నిరసన వ్యక్తం చేస్తూ న్యాయం చేయాలని కోరారు.


వినతిపత్రం అందజేస్తున్న ఏపి పిఎస్ హెచ్‌ఎం అసోషియేషన్ నేతలు

## మైనార్టీల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

### - రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ ఫారూఖ్ షిబ్లీ

అనంతపురం న్యూటౌన్,
మార్చి 15 ప్రభాతవార్త
రాష్ట్రంలోని మైనార్టీల సంక్షేమమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం కృషి చేస్తున్నట్లు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ ఫరూఖ్ షిబ్లీ తెలిపారు. అనంతపురం ప్రధాన కేంద్ర ంలో ఒకరోజు తన పర్యటన భాగంగా పాల్గొన్న ఆయనను ఆల్ మైనారిటీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆల్ మేవా నాయకులు మర్యాద పూర్వ కంగా కలిసి ఉర్దూ అకాడమీ కార్యాలయంలో ఆత్మీయ సత్కా రం చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ మాట్లాడుతూ.. ముస్లిం మైనార్టీల అభ్యున్నతికి గర్వ రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నా యుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం ఎంతగానో కృషి చేస్తున్నట్లు తెలి పారు. ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ నూర్ భాషా కార్పొరేషన్ ఏర్పాటు చేసి సుమారు 100 కోట్లు కేటాయించారని అలాగే ఇమామ్ మోదనులకు గౌరవ వేతనాన్ని ప్రభుత్వం విడుదల చేసిందని తెలిపారు. ఎస్సీ, ఎస్టీ మైనా రిటీ మహిళలపై గణనీయంగా తమ ప్రభుత్వ హయాంలో దాడులు వేధిం పులు తగ్గాయన్నారు. ముస్లిం మైనార్టీ విద్యార్థుల కోసం అనేక కార్య క్రమా లను ప్రభుత్వం రూపొందిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆల్ మేవా అధ్యక్షులు షేక్ షా వలి, నాయకులు ఫక్రుద్దీన్, ఫారూఖ్ అహ్మద్ , హిదా యతుల్లా, షరీఫ్, దావూద్ , దౌల, జిలాన్ అన్వర్ తదితరులు పాల్గొన్నారు.

## గుత్తి కోట ఉత్సవాలలో మెరిసిన వికాస్ విద్యార్థినీలు

### - జిల్లా కలెక్టర్ ఆనంద్, ప్రజాప్రతినిధులు, ఆహుతులందరిని ఆకట్టుకున్న జానపద నృత్యం



అనంతపురం న్యూటౌన్, మార్చి 15 ప్రభాతవార్త
గుణత్మక విద్యతో పాటు విద్యార్థులలో సృజనాత్మకతను వెలికి తీసేందుకు వికాస్ విద్యాసంస్థ ఎప్పుడూ ముందు ంటుందని తెలిసిన విషయమే. జిల్లా పర్యాటకశాఖ అద్వర్యంలో చారిత్రాత్మక గుత్తికోట ఉత్సవాలలో జిల్లా కలెక్టర్ జిల్లా కలెక్టర్ ఆనంద్ ఆదేశాల మేరకు ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నారు. అత్యంత సృజన నైపుణ్యత కలిగిన విద్యార్థులకు ప్రదర్శన ఇచ్చేందుకు అవకాశం కల్పించారు. ఇందులో భాగంగా శనివారం సాయంత్రం గుత్తి కోట ఉత్సవాలలో వికాస్ విద్యార్థులు తమ ప్రతిభతో మెరిశారు. చూడ చక్కని ప్రదర్శన కనపరిచిన వికాస్ విద్యార్థినిలను ముఖ్య అతిధులు ప్రత్యేకంగా అభినందించారు. పాఠశాల కరస్పాండంట్ జలీల్, సింధు, జరీనాలు పాల్గొన్నారు.

## ఎన్డీఏ కూటిమి ప్రభుత్వంలో దళితులపై పెరుగుతున్న దాడులు

కూడేరు, మార్చి 15 ప్రభాతవార్త
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా తెదేపా, జనసేన, బిజెపి (ఎన్డీఏ) కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన నాటి నుండి నియోజకవర్గాలు మండల స్థాయి గ్రామస్థాయిలో నుండి ఏదో ఒక సాకుతో దళితుల పై దాడులు ఈ మధ్యకాలంలో ఎక్కువగా జరుగుతున్నాయని, దళితులపై దాడులు చేసిన వారిని వెంటనే అరెస్టు చేసి శిక్షించాలని వికలాంగుల హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధికార ప్రతినిధి పెద్దన్న కూటమి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కూడేరులో ఆదివారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన 20 నెలల కాలంలోనే రాష్ట్రవ్యాప్తంగా దళితులపై దాడులు అధికంగా జరుగుతున్నాయని వీటిని అరికట్టే విషయంలో రాష్ట్ర ప్రభుత్వం ఎటువంటి చర్యలు చేపట్టక పోవడంతో విపరీతంగా దాడులు జరుగుతున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు ముందుకు సాగనివ్వకుండా కొంతమంది ఎస్సైలు, సీఐలు దళితులకు అడ్డు తగిలి కేసును పక్కదారి పట్టిస్తూ దళితులను, దళిత నాయకులను పోలీసు వారు వేధిస్తున్నారని దళిత నాయకులు ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ దృష్టికి తీసుకు వెళ్లడం జరిగిందన్నారు. జిల్లాల ఎమ్మార్పీఎస్ నాయకులను ఉద్యమాల స్ఫూర్తితో ముందుకు వెళ్లాలని హితభోద చేసినట్లు ఆయన తెలియజేశారు. తక్షణమే ప్రభుత్వం స్పందించి దళితులపై దాడులు చేసిన వారిపై ఎస్సీ, ఎస్టీ కేసుతోపాటు హత్యయత్నం కేసులు కూడా నమోదు చేసి వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని వీహెచ్పీఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి పెద్దన్న ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. దాడులు జరిగిన వెంటనే దాడి చేసిన వారిని అరెస్టు చేసి శిక్షించే విధంగా పోలీసులకు ప్రత్యేక ఆదేశాలు జారీ చేయాలని ఆయన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుని,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌ను, విద్యాశాఖ మంత్రి లోకేష్‌ని పత్రికా ముఖంగా కోరారు.


మాట్లాడుతున్న పెద్దన్న

## పరిటాల రవీంద్ర మెమోరియల్ ట్రస్టు ఆధ్వర్యంలో రంజాన్ తోఫా పంపిణీ

### :-?ఇఫ్తార్ విందు కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే పరిటాల సునీత


ముస్లీం సోదరులకు రంజాన్ తోఫా పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే పరిటాల సునీత


సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

ఆత్మకూరు మార్చి 15 ప్రభాతవార్త
మండల పరిధిలోని ముస్లీం సోదరులకు రాప్తాడు నియోజకవర్గ ఎమ్మెల్యే పరిటాల సునీత పరిటాల రవీంద్ర మెమోరియల్ ట్రస్టు ఆధ్వర్యంలో రంజాన్ తోఫా పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆదివారం ఆత్మకూరు మండల కేంద్రంలోని కనకదాస కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముస్లీం సోదరులకు ఎమ్మెల్యే రంజాన్ తోఫా పంపిణీ చేశారు.200 మంది కుటుంబాకు 8 రకాల వస్తువులతో కూడిన రంజాన్ తోఫా అందజేశారు.
ముస్లీం సోదరులతో కలిసి ప్రత్యేక ప్రార్థన చేశారు.అనంతరం ముస్లీం సోదరులకు పండ్లు అందజేసి దీక్షలు విరమింపజేశారు.అనంతరం మసీదుల్లో నిర్వహించిన ఇఫ్తర్ విందులో పాల్గొన్నారు.రంజాన్ మాసంలో పరిటాల రవీంద్ర మెమోరియల్ ట్రస్టు ఆధ్వర్యంలో ఇలాంటి సేవా కార్యక్రమాలు చేపట్టిన ఎమ్మెల్యేను మైనార్టీ నాయకులు అభినందించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముస్లీంలు అత్యంత పవిత్రంగా జరుపునే రంజాన్ పండుగని,తాను పౌరసరఫరాలశాఖ మంత్రిగా ఉన్న సమయంలోనే రంజాన్ తోఫా కార్యాక్రమాన్ని ప్రారంభిచామన్నారు.వైసీపీ అధికారంలోకి వచ్చాక రంజాన్ తోఫా కార్యక్రమాన్ని రద్దు చేయడం జరిగిందని మండిపడ్డారు.దీంతో పేద ముస్లీం సోదరులు ఎంతో ఆవేదన వ్యక్తంచేశారన్నారు.చంద్రబాబునాయుడు మరోసారి రంజాన్ తోఫా పంపిణీ కార్యక్రమాన్ని పునఃప్రారంభించేలా ప్రణాళికలు చేస్తున్నట్లు ఆమె తెలిపారు.
మండల పరిధిలోని మసీదుల్లో గల సమస్యలను పరిష్కారం కూడా చేస్తున్నట్లు తెలిపారు.మండలంలో తాగినీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపించబోతున్నామని,ప్రతి ఇంటికి కొళాయి సౌకర్యం కల్పిస్తున్నట్లు ఎమ్మెల్యే పరిటాల సునీత పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ముస్లీం సోదరులు,తెదేపా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పుణ్య ప్రాప్తికి మార్గం రంజాన్


మాట్లాడుతున్న మాజీ ఎంఎల్ఏ అనంత వెంకటరామిరెడ్డి


నిత్యావసరాలు పంపిణీ చేస్తున్న దృశ్యం

అనంతపురం, మార్చి :15 ప్రభాతవార్త
పవిత్ర రంజాన్ మాసం పుణ్య ప్రాప్తికి మార్గమని పలువురు పేర్కొన్నారు. ఆదివారం ఉదయం అనంతపురం నగరంలోని పాత ఊరు గుత్తి రోడ్డు వద్ద రషీద్ అహ్మద్ మరియు అల్ అమీన్ చారిటబుల్ ట్రస్ట్ కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో రంజాన్ సందర్భంగా నిరుపేదలకు రేషన్ తోఫా కిట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ ఎమ్మెల్యే వెంకట్రామిరెడ్డి పాల్గొన్నారు. ముందుగా తొలుత ఖుర్రాన్ పఠనం తో కార్యక్రమం ప్రారంభమైంది. ట్రస్ట్ ప్రతినిధులు ముర్షిదా బేగం, అర్షద్ ,ఆ్నద, బాబా, ఖమర్ తాజ్ తది తరులు 1200మందికి రంజాన్ తోఫా కిట్లను అందజేశారు. ఈ సందర్భంగా ట్రస్ట్ ప్రతినిధి ముర్షిదా బేగం మాట్లాడుతూ ముస్లిం లకు పవిత్రమైన పండు గలు రంజాన్ మాసం ఎంతో ప్రాధాన్యత కలిగి ఉందన్నారు. ఈ మాసంలోనే పవిత్ర ఖురాన్ గ్రంథం అవతరించిందని అలాగే పేదల ఆకలి తీర్చడానికి ఈ పండుగ ఎంతగానో దోహదపడుతుందన్నారు. శాంతి ,మతసామరస్యం, సోదర భావానికి ప్రతీకగా ఇఫ్తార్ మరియు సేహరి విందుల ఏర్పాటుతో ఆత్మీయ కలయికకు రంజాన్ మాసం నిదర్శనం అయినదని అన్నారు. అంతకుముందు మాజీ ఎమ్మెల్యే వెంకట్రామిరెడ్డి మాట్లాడుతూ దాతృత్వం, సోదర భావం, ఆధ్యాత్మిక చింతనకు మారుపేరు పవిత్ర రంజాన్ మాసమని పేర్కొన్నారు. అల్ అమీన్ చారిటబుల్ ట్రస్ట్ మరియు రషీద్ అహ్మద్ మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గత 40 సంవత్సరాలుగా సేవా దృక్ప థంతో ట్రస్టు ద్వారా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సమాజంలోని నిరుపేదలను ఆదుకోవాలని రంజాన్ మాసంలో స్పష్టంగా కనబడుతుంది అన్నారు. ముఖ్యంగా రంజాన్ మాసంలో పేద కుటుంబాలకు చేతనిచ్చి పండుగను ఇతరులతో సమానంగా ధనిక ,పేద అనే భేదాలు లేకు ండా సం తోషంగా పండుగను నిర్వహించుకునే విధంగా ఈ కార్యక్రమాన్ని నిర్వ హించుకోవడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఈ ట్రస్ట్ సభ్యుల ఆధ్వ ర్యంలో గతంలో పేద విద్యార్థులకు ఉన్నత విద్యకు ప్రోత్సహించే విధంగా విద్యార్థులకు ఉపకార వేతనాలు దుస్తులు మెడికల్ క్యాంపులు కూడా నిర్వ హించడం జరిగిందని గుర్తు చేశారు. ట్రస్ట్ వ్యవస్థాపకులు హాజీ నిస్సార్ అహ్మద్ మరియు రషీద్ అహ్మద్ లు ముస్లిం మైనార్టీల అభ్యున్నతి కోసం అహర్నిశలు కృషి చేశారని తెలిపారు. అనంతరం ప్రపంచ శాంతి కొరకు ముస్లిం మత పెద్దలు ప్రత్యేక దువా ప్రార్థనలు చేశారు. ఆ తర్వాత నిరుపే దలకు రంజాన్ తోఫా కిట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు అనంత చంద్రారెడ్డి, కార్పొరేటర్ సైఫుల్ల బేగ్ ముత్తవల్లి బాబా, జాకీర్, సిద్ధిక్ హాఫీజ్ఇమ్రాన్ ,జబ్బర్, అర్షద్, ఖమర్ తాజ్, తదితరులు పాల్గొన్నారు.

## సంగమేశ్వర స్వామి దేవాలయంలో మాస శివరాత్రి ప్రత్యేక పూజలు

కూడేరు, మార్చి 15 ప్రభాత వార్త
స్థానిక మండల కేంద్రంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన శ్రీ జోడి లింగాల సంగమేశ్వర స్వామి దేవాలయంలో 17వ తేదీ మంగళవారం మాస శివ రాత్రి. సాయంకాలం సమయము నందు ప్రదోషకాలంలో స్వయంభు జోడి లింగాలైన పార్వతీ పరమేశ్వ రులకు 30 ద్రవ్యాలతో మహన్యాస పూర్వక ఏకవారు రుద్రాభిషేకం కార్యక్రమాలు జరుగును. మంగళవారం ప్రత్యేకత కృష్ణ అంగారక చతుర్థి కాబట్టి భక్తాదులు వివాహం కాని వారు, ఏలినాటి శని ఉన్నవారు, జాతకాల అంతు దొరకని దోషాలు ఉన్నవారు, అన్ని దోషాలు నివారణ కోసం శ్రీసంగమేశ్వర స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు జరుగును కాబట్టి భక్తులు నాలుగున్నర గంటలకు దేవాలయ ములో హాజరై ఈపూజ కార్యక్రమాల్లో భక్తిశ్రద్ధలతో పాల్గొనవలసిందిగా ఆలయ అర్చకులు, దేవాదాయ శాఖ అధికారులు ప్రజలకు తెలియజేశారు.


శ్రీ జోడి లింగాల సంగమేశ్వర స్వామి మూల విరాట్

## 16 నుండి 25వరకు .."రైతన్నా మీకోసం వారోత్సవాలు"

రాప్తాడు, మార్చి 15 ప్రభాతవార్త
రాప్తాడు మండలంలోని అన్ని రైతుసేవ కేంద్రాల పరిధులలో వ్యవసాయ శాఖ వారి ఆధ్వర్యంలో ఈ నెల 16 నుండి 25వరకు .."రైతన్నా మీకోసం వారోత్సవాలు" నిర వ్రహించడం జరుగుతుందని వ్యవసాయ అదికారి ఒక ప్రకటనలో తెలిపారు. ఇందులో భాగంగా ఆర్ఎస్‌కె అసిస్టెంట్, అనుబంధ శాఖల వారి ఆధ్వర్యంలో గ్రామంలోని రైతు కుటుంబాలను సందర్శించి వ్యవసాయ శాఖ వారి సంక్షేమ పథకాలను, ప్రకృతి వ్యవసాయ విధానాలు వివరించడం, రైతులకు ఫార్మర్ యాప్, ఎపిఏఐఎంఎస్ యాప్ రిజిస్ట్రేషన్, రైతు విశిష్ట గుర్తింపు సంఖ్య నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు.


వ్యవసాయ అధికారి

## హైకోర్టు స్టేటస్కో ఉన్నా.. విద్యుత్ మీటర్లు, పైప్‌లైన్లు ధ్వంసం

### - రక్షణ కల్పించాలని బాధితుల వేడుకోలు

అనంతపురం కల్చరల్,
మార్చి 15 ప్రభాతవార్త
అనంతపురం రూరల్ మండలం ఉప్పరపల్లి గ్రామం సర్వేనెంబర్ 1948 ప్రభుత్వానికి చెందిన భూమిలో హైకోర్టు స్టేటస్కో తెచ్చుకొని 200 మంది నిరుపేదలం గుడిసెలు వేసుకుని ఇళ్లకు కరెంటు సౌకర్యం కోసం విద్యుత్ శాఖకు డబ్బులు చెల్లించి విద్యుత్ మీటర్లు బిగించుకుని, తాగునీటి పైప్లైన్ ఏర్పాటు చేసుకున్నామని దామోదర్ సంజీవయ్య కాలనీలో నివాసం ఉంటున్న బాధిత కుటుంబాల మహిళలు ఆవేదన వ్యక్తం చేశారు. అయితే కొంత మంది కుల సంఘాల నాయకుల పేర్లు చెప్పుకొని ముఠాగా ఏర్పడి డబ్బులు ఇమ్మని బెదిరిస్తున్నారని, వీరితో ఇటుకలపల్లి గ్రామపంచాయతీలోని అధికారులు కుమ్మక్కై శనివారం రాత్రి ఇటుకులపల్లి గ్రామపంచాయతీ అధికారులు మద్యం సేవించి దామోదరయ్య సంజీవయ్య కాలనీలో ప్రవేశించి విద్యుత్ స్తంభాలను, నీటి పైపులైన్‌లను ధ్వంసం చేసి నానా దుర్భాషలాడారని వాపోయారు. అంతేకాకుండా తమను భయభ్రాంతులకు గురి చేశారని బాధిత మహిళలు ఆవేదన వ్యక్తం చేశారు. దొంగ పట్టాలు పుట్టించి జైలుకు వెళ్లి వచ్చిన వ్యక్తికి ఒక్కొక్క గుడిసెకు 50 వేలు వసూలు చేశారని కన్నీటి పర్యంతమయ్యారు. జిల్లా పోలీసు, రెవెన్యూ అధికారులు స్పందించి రక్షణ కల్పించాలని కాలనీవాసులు వేడుకున్నారు.


ధ్వంసం చేసిన కరెంటు స్తంభం

## నేటి నుంచి 10వ తరగతి పరీక్షలు ప్రారంభం

### - ఎంఈఓ నరసింహరాజు

శింగనమల,
మార్చి 15 ప్రభాత వార్త
నేటి నుంచి ప్రారంభం కానున్న పదో తరగతి పరీక్షలకు ఏర్పాట్లు అన్ని పూర్తి చేసినట్లు ఎంఈఓ నరసింహరాజు తెలిపారు. ఆదివారం ఆయన పత్రికా ప్రకటన విడుదల చేస్తూ మండల వ్యాప్తంగా 8 జిల్లా పరిషత్ హై స్కూల్, ఒక కెజిబివి, మహాత్మాగాంధీ జ్యోతిరావుపూలే, హైదరాబాద్ పబ్లిక్ స్కూల్, విద్యార్థులు 10వ తరగతి పరీక్షలకు హాజరవుతున్నట్లు, అందులో ఏ సెంటర్‌కు 219, బి సెంటర్‌కు 185 మంది, కెజిబివిలో 195 మంది విద్యా ర్థులను కేటాయించినట్లు, విద్యార్థులు 9:00 గంటలలోపు హాజరు కావాలని 9:30 గంటలకు పరీక్ష ప్రారంభం అవుతుందని, 12:45గంటలకు పరీక్ష ముగుస్తుందని ఆయన తెలిపారు. విద్యార్థులకు బెంచులు, తాగునీటి సౌకర్యం, హెల్త్ క్యాంపు ఏర్పాటు చేసినట్లు, పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉంటుందని తెలిపారు.


జిల్లా పరిషత్ హైస్కూల్

## మెరుగైన వైద్యం కోసం ఆర్థిక సాయం

శింగనమల, మార్చి 15 ప్రభాత వార్త
నియోజకవర్గ పరిధిలోని గార్లదిన్నె మండలం శిరివరం గ్రామంలో నివాసం ఉంటున్న తిరుపాలమ్మ కొడుకు నారాయణస్వామి అనారోగ్యంతో బాధ పడుతున్న విషయం తెలుసుకుని మెరుగైన వైద్యం కోసం ఉమ్మడి అనంతపురం జిల్లా ఎడిసిసి బ్యాంకు చైర్మన్ ముంటిమడుగు కేశవరెడ్డి రూ.10వేలు ఆర్థిక సాయం అందిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నిరుపేద కుటుంబాలకు ఆర్థిక సాయం అందించడం ఎంతో సంతోషంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


ఆర్థిక సాయం అందిస్తున్న ముంటిమడుగు కేశవరెడ్డి

## ఇఫ్తారు విందుకు హాజరైన పెద్దజలాలపురం వైఎస్ఆర్‌సిపి నాయకులు

శింగనమల, మార్చి 15 ప్రభాత వార్త
మండల పరిధిలోని ఎస్ఆర్ఐటి కళాశాలలో ఆదివారం ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందుకు పెద్ద జలాల పురం నుంచి వైఎస్ఆర్‌సిపి నాయకులు శ్రీకాంత్‌రెడ్డి, ఎంపిపి భర్త శివయ్య, విశ్వనాథ్, ఎంఎస్ భాస్కర్, ఎం.రామాంజినేయులు, ఎస్.రాజు, నవీన్‌కుమార్, ఎం.రామాంజినేయులు, సూరి, పాండురంగలు హాజరై వైఎస్ఆర్‌సిపి రాష్ట్ర ప్రదాన కార్యదర్శి ఎన్ఆర్ఐ కోఆర్డినేటర్ ఆలూరు సాంబశివారెడ్డిని మాజీ సింగిల్ విండో అధ్యక్షులు బొమ్మన శ్రీరామిరెడ్డిని కలిసి శుభాకాంక్షలు తెలిపారు.


ఇఫ్తార్ విందులో ముస్లిం మైనార్టీ సోదరులు

## ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు

అనంతపురం కల్చరల్, మార్చి 15 ప్రభాతవార్త
అనంతపురం రూరల్ పరిధిలోని సిండికేట్‌నగర్‌లో గల మజీద్ ఏ అబ్దుల్ ఖాదర్‌లో ఆదివారం ఉపవాస దీక్ష ఉన్న ముస్లిం సోదరులకు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మైనార్టీ విభాగం అనంతపురం నగర ఉపాధ్యక్షులు ఆలూరు మహ్మద్ ఆసిఫ్ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మహ్మద్ ఆసిఫ్ మాట్లాడుతూ.. రంజాన్ మాసం అత్యంత ప్రత్యేకమైందని, ఈ మాసంలో చేసే ప్రతి పుణ్యకార్యం యొక్క ఫలితం అధికంగా లభిస్తుందన్నారు. దాన ధర్మాల ద్వారా పేదలకు తమవంతు సహకారాన్ని అందించడం ఎంతో గొప్ప కార్యమన్నారు. అనంతరం ముస్లిం సోదరులతో కలిసి నమాజ్ చేశారు. ఉపవాస దీక్ష విరమించిన వారితోపాటు ఆయన విందులో పాల్గొన్నారు.

## నేటి నుంచి పశువులు అన్నింటికీ గాలికుంటు వ్యాధి టీకాలు

### - ప్రాంతీయ సహాయ సంచాలకులు డా.పద్మనాభం


శింగనమల, మార్చి 15 ప్రభాతవార్త
భారత ప్రభుత్వం జాతీయ జంతు వ్యాధి నియంత్రణ కార్యక్రమం కింద దేశంలోని అన్ని రాష్ట్రాలలో గాలికుంటు వ్యాధి నియంత్రణ కోసం టీకా కార్యక్రమాన్ని అమలు చేస్తోందని ఈ కార్యక్రమం ద్వారా 2030 నాటికి గాలికుంటు వ్యాధిని పూర్తిగా నిర్మూ లించే లక్ష్యంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని శింగనమల ప్రాంతీ య పశువైద్య సహాయ సంచాలకులు డా.పద్మనాభం తెలిపారు. ఆదివారం ఆయన పత్రికా ప్రకటన విడుదల చేస్తూ నేటి నుంచి ఏప్రిల్ 29వ తేది వరకు పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఉచితంగా గాలికుంటు వ్యాధి నివారణ టీకా కార్యక్రమం ప్రారంభిస్తున్నట్లు మొత్తం 45 రోజులపాటు ఈ కార్యక్రమం కొనసాగుతుందని తెలిపారు. ఇందులో భాగంగా పశువైద్యశాఖ సిబ్బంది గ్రామాలలో ఇంటింటికీ వెళ్లి పశువులన్నింటికీ ఉచితంగా గాలికుంటు వ్యాధి టీకాలు వేస్తారన్నారు. ఏ గ్రామంలో అయితే టీకాలు వేస్తారో ఆ రోజు ముందు రోజు చాటింపు వేయడం కానీ, మైకు ద్వారాకానీ ప్రజలకు తెలియజేస్తారని, అందువల్ల పాడి రైతులు తమ పశువులను ఇంటి వద్ద అందుబాటులో ఉంచుకుని టీకాలు వేయించుకోవాలని ఆయన తెలిపారు.


పశువైద్యాధికారి డాక్టర్ పద్మనాభం

## రైతుసేవాకేంద్రల్లో పంట నమోదు జాబితా ప్రదర్శన

బుక్కరాయసముద్రం మార్చి 15 ప్రభాతవార్త
రబీ సీజన్లో రైతు సోదరులు సాగుచేసిన పంటలు వేరుశనగ, మొక్కజొన్న,పప్పుశనగ,వరి ఇతర పంటలను డిజిటల్ పద్దతి లో ఈ కర్షక్ అప్లికేషన్లో నమోదు చేసిన జాబితాలను రైతు సేవా కేంద్రాలలో ప్రదర్శించడం అయినది.మండల వ్యవసాయ అధికారి శ్యామ్‌సుందర్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. రైతు సోదరులు జాబితాలను చూసి సరి చేసుకోవాల్సిందిగా కోరడమైనది ఈ జాబితా రైతు సోదరులకు పంట ఉత్పత్తులను మద్దతు ధరకు అమ్ముకొనడానికి ఇన్పుట్ సబ్సిడి తదితర వాటికి ఉపయోగపడుతుందని రైతు సోదరులు తమ యొక్క ఖాతా నెంబరు సర్వే నెంబరు వేసిన పంటను సరిచూసుకోవాల్సిందిగా తెలియజేశారు.

## శ్మశాన వాటికల కోసం పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తాం - సాకే హరి


ధర్నా కరపత్రాలను విడుదల చేస్తున్న సాకే హరి తదితరులు

అనంతపురం న్యూటౌన్, మార్చి 15 ప్రభాతవార్త
శ్మశాన వాటికలు సాధనకై ఉద్యమాలు చేస్తామని ఎస్సీ, ఎస్టీ సంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు సాకే హరి పేర్కొన్నారు. ఆదివారం నగరంలోని ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ విగ్రహం ముందు శ్మశాన వాటికల సాధన కోసం సోమవారం కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా చేపడుతున్నట్లు కరపత్రాలను విడుదల చేశారు. అనంతరం సాకే హరి మాట్లాడుతూ.. స్వతంత్ర భారతదేశంలో దళితులకు శ్మశాన వాటికలు లేకపోవడంతో శవాలను ముందు పెట్టుకుని ఉద్యమాలు చేయడం సిగ్గుచేటన్నారు. శ్మశాన వాటికల సమస్యలు తీర్చాలని ఇప్పటికే ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా జీపు జాత నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు సుగామంచి శ్రీనివాసులు.బేడ బుడగ జంగం రాష్ట్ర కార్యదర్శి శిరీషాల అంజి.మారి,వాల్మీకి సంక్షేమ సంఘం మద్దిలేటి.రంగస్వామి.జేఏసీ నాయకులు శ్రీధర్,బాబు,కృష్ణ.నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు

అనంతపురం న్యూటౌన్, మార్చి 15 ప్రభాతవార్త
కలెక్టర్, జిల్లా మెజిస్ట్రేట్ అనంతపురం, జిల్లా మైనార్టీ సంక్షేమశాఖ ఆధ్వర్యంలో రంజాన్ ఇఫ్తార్ విందు-2026 కార్యక్రమం మంగళవారం సాయంత్రం 6:00 గంటలకు డాక్టర్ బిఆర్.అంబేద్కర్ భవన్, సాయినగర్‌లో నిర్వహించనున్నట్లు జిల్లా మైనార్టీ సంక్షేమశాఖ అధికారి జి.రామసుబ్బారెడ్డి ఒక ప్రకటన ద్వారా తెలిపారు.

